# శివాలయం,అమ్మవారి ఆలయాన్ని వాస్తు ఆధారంగా పునరుద్ధరించాలి

### -ముక్కామల "శక్తి పీఠాధిపతి" శ్రీధర స్వామి.





చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 5

చింతపల్లి మండల కేంద్రంలోని శివాలయం, అమ్మవారి ఆలయాలు రెండు కలిపి డైమెన్షన్, కొలతలు తీసుకుని . మొదటగా అమ్మవారి ఆలయానికి శివాలయానికి మధ్యలో ఉన్న అడ్డుగోడను తొలగించాలని ముక్కామల శక్తి పీఠాధిపతి శ్రీధర్ స్వామి సూచించారు .శివాలయం గర్భగుడిలో ఉన్న శివలింగం తొలగించి కొత్త శివలింగాన్ని ప్రతిష్టాపన చేసుకోవచ్చని, నవగ్రహాలు అమ్మవారికి వాయువ్య మూలలో ఉండాలని,అంటే శివునికి,అమ్మవారికి మధ్యలో ప్రతిష్టాపన చేయాలన్నారు. హనుమాన్ ఆలయం కూడా అనువైన ప్రదేశంలో మార్పు చేసుకుని, కొత్త హనుమాన్ విగ్రహాన్ని ప్రతిష్టించుకోవాలని తెలిపారు. రెండు ఆలయాలకు కలిపి ఒకే ప్రహరీ గోడ నిర్మించి రెండు ముఖద్వారాలు కూడా పెట్టుకోవచ్చని అన్నారు. దుర్గ గుడిలో అమ్మవారు సింహ వాహనంపై ఉండాలని, కొత్తగా ధ్వజస్తంభాలు ఏర్పాటు చేసుకోవాలని, ఇప్పుడున్న ప్రదేశంలో నుండి రథశాలను తొలగించి శివాలయానికి ప్రాధాన్యతనిస్తూ వివిధ రకాల దేవతా మూర్తులను ప్రతిష్టించుకోవాలని, ఆలయ ప్రహరీ గోడ బయట కాలభైరవ, వీరభద్రుని కొత్త విగ్రహాలు ప్రతిష్ట చేయాలని సూచించారు. శివాలయంలో నందివిగ్రహం మార్పు చండీశ్వరుడు, బలిపీఠం, ధ్వజస్తంభం ,గోపురం, కలశం, త్రిశూలం ఇలాంటివన్నీ కొత్తగా వాస్తు ఆధారంగా ప్రతిష్టించుకోవాలని శక్తి పీఠాధిపతి ముక్కామల శ్రీధర స్వామి సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రాజరాజేశ్వర ఆలయ చైర్మన్ కొమిరిశెట్టి వెంకటయ్య, సాయి సన్నిధి ఆలయ చైర్మన్ మంచి కంటి ధనుంజయ, ఊరె కృష్ణయ్య, బొలసాని సత్యనారాయణ, మన్మథ చారి, యాదయ్య సెట్, చెట్లపల్లి అంజయ్య, ఆలంపల్లి వెంకటయ్య, గంట జగదీష్ యాదవ్, ఎల్లంకి రవి, తేరేటిపల్లి రాములు, జంగయ్య, ఏనుగుల వెంకటయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ కాంట్రాక్ట్ , ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయాలి

ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 5మున్సిపల్ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయాలని, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి డి. కిషన్ అన్నారు. కార్మికులకు కనీస వేతనం రు, 26000 వేలు అమలు చెయ్యాలని, ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఆఫీస్ ముందు ఆదివారం నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, నాలుగు సంవత్సరాలనుండి 43 మంది కొత్తగా కార్మికులు పనిచేస్తున్నారు. వాళ్లకు 10,000 వేతనం మాత్రం ఇస్తున్నారని, 16500 రూ.ఇవ్వాలని, ఒకే ప్రదేశం లో పని చేస్తున్న కార్మికుల కు కొత్త పాత తేడా లేకుండా సమానంగా ఇచ్చి, వారాంతపు సెలవులు కూడా ఇవ్వాలని అన్నారు. ఆదివారం రోజు ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన దీక్షలు నిర్వహించడం జరిగింది.గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రాకముందు మా ప్రభుత్వం వస్తే మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తా అన్నారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్య లు పట్టించుకోవడం లేదు, వెంటనే మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26 వేల వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్ లో మున్సిపాలిటీలలో సుమారు 60. వేల మంది కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ ఎన్ ఎమ్ ఆర్ ఫిక్స్ తదితరితర పద్ధతుల్లో ఉద్యోగులు కార్మికులను పర్మినెంట్ చెయ్యాలని,
అర్హత కలిగిన వారికి ప్రమోషన్ల సౌకర్యం కల్పించడం లేదని కార్మికులు ప్రమాదంలో మరణించిన కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవడానికి. నష్ట పరిహారం 10 లక్షలు ఇవ్వాలని అన్నారు.సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాకు పిలుపునివ్వడం జరిగిందని అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే ఆతర్వాత రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపల్ ఉద్యోగ




కార్మికులందరూ నిరవధిక సమ్మెకైనా వెళ్తామని ప్రభత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ సి ఐటీయూ కన్వీనర్ చింత పట్ల ఎల్లేశ, మున్సిపల్ కార్మికుల యూనియన్ అధ్యక్షులు పెద్దగారి లక్ష్మయ్య, కార్యదర్శి బండారి యాదయ్య, కప్పాటి రాజు, యాచారం సురేష, ఏట్టి రవీందర్,మున్సిపల్ కార్మికులు హెచ్. యాదయ్య,ఎల్క యాదగిరి, సిహెచ్. వెంకటేష్,ఇ. రగునాధ్, కె.లక్ష్మయ్య, గడ్డి కుమార్, సంతోష, రమాదేవి, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు

# సాయి సన్నిధిలో "శక్తి శూలం ప్రతిష్ట" మహెూత్సవం

### --ముక్కామల శక్తి పీఠాధిపతి శ్రీధర స్వామి.

చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 5

దేవాలయాలు ఆధ్యాత్మిక నిలయాలని ముక్కామల శక్తి పీఠాధిపతి శ్రీధర స్వామి అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని సాయి సన్నిధిలో "శక్తి శూలం " ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమం వేద పండితులచే వేదమంత్రోచ్ఛారణతో శనివారం నాడు ముక్కామల శక్తి పీఠాధిపతి శ్రీధర స్వామీజీ, శివ కిరణ్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్టించారు. ఈ సందర్భంగా భక్తుల ఉద్దేశించి స్వామీజీ మాట్లాడుతూ అష్టాదశ శక్తి పీఠాలలో కాళికామాత ఎంతో శక్తివంతంగా భక్తులకు దర్శనం ఇస్తుందని వారు పేర్కొన్నారు. అమ్మవారి చేతిలో ఉన్నటువంటి శక్తి శూలం మూడు గుణాలు అయినా సత్వ, రజో, తమో గుణాలకు పత్రిక శూలం. శారీరక, మానసిక,ఆధ్యాత్మిక అవరోధాలని తొలగిస్తుందని, సాయిసన్నిధిలో ప్రతిష్టాపన కావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమన్నారు. ప్రతీ ఒక్కరు హిందూ సనాతన ధర్మాన్ని ముందుకు తీసుకువెళ్లి మన హిందూ ధర్మ పరిరక్షణ కోసం పాటుపడాలని వారు సూచించారు. సాయి మందిరంలో అమ్మవారి శక్తి శూలం ప్రతిష్ట చేయడం జరిగిందని, ఈ ప్రాంత ప్రజలు దర్శించుకున్నట్లయితే వారికి మరింత అమ్మవారి అనుగ్రహం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు ఉదయం అభిషేకంతో ప్రారంభించి, కలశ పూజ, హెూమం, తదితర కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ సాయి సన్నిధిలో శక్తి శూలం అమ్మవారిని నిర్వాహకులు సకల సౌకర్యాలు సమకూర్చారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాద కార్యక్రమాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటి ధనుంజయ దంపతులు, కొమిరిశెట్టి వెంకటయ్య దంపతులు, ఊరే కృష్ణయ్య దంపతులు, తడకమళ్ళ శ్రీనివాస్ దంపతులు, కుంభం పుల్లారెడ్డి దంపతులు, వేద పండితులు, భక్తులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## జైకేసారం గ్రామంలో స్థానిక సమస్యలు పరిష్కరించాలని రెండు రోజుల రిలే నిరాహార దీక్ష

### - ఎండి జహంగీర్



చండూర్ జనవరి 5 (శాసనసభ న్యూస్):
జైకేసారం గ్రామంలో స్థానిక సమస్యలు పరిష్కారిచాలని సిపిఎం జైకేసారం గ్రామ శాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎమ్ డి జహంగీర్ మాట్లాడుతూ స్థానిక సంస్థలకు నిధులు కేటాయించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు గ్రామ పంచాయతీలో నిధులు లేక గ్రామాల అభివృద్ధి కుంటుపడ్డదని అన్నారు. గ్రామాలు సమస్యలు నిలయాలుగా మారాయని అన్నారు. సిపిఎం బృందం గ్రామాల సర్వేలో అనేక సమస్యలు వెలికి తీశామని అన్నారు. ఈ సర్వేలో వచ్చిన సమస్యలను పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో దీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారులు స్పందించి జై కేసారం గ్రామ సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. గ్రామీణ స్థాయిలో కూడా ప్రభుత్వ విద్యా వైద్యానికి ప్రాతినిధ్యం ఇవ్వాలని అన్నారు.రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో పాల్గొన్న వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, గంగాదేవి సైదులు,రాగిరు కిష్టయ్య, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పల్లె మధుకృష్ణ,గడ్డం వెంకటేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి, తడక మోహన్, చీరక అలివేలు పార్టీ గ్రామ కార్యదర్శి పొట్ట శ్రీనివాస్, నాయకులు బోదాస్ వెంకటేష్, పల్లె శివకుమార్,మాడగోని మారయ్య, ఎడ్ల నరసింహ, కొండే శ్రీశైలం, ఆదిముల నందీశ్వర్, రాగిరి యాదయ్య, పాలమకుల రాకేష్, రుద్రగోని మధు, అన్నం రాముడు, తదితరులు పాల్గొన్నారు.



# దీపాదాస్‌కు ఘనస్వాగతం

తుర్కయంజాల్, జనవరి 05,(శాసన సభ ):
నాగార్జునసాగర్ బంజారా ఆత్మీయ సమ్మేళనానికి వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి దీపాదాస్ మున్షీకి, టి. పి. సి. సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు టి. పి. సి. సి కార్యదర్శిబొంగ్లూర్ ఔటర్ రింగ్ రోడ్డు వద్ద తుర్క యంజాల్ మున్సిపల్ ఆ పార్టీ అధ్యక్షురా లు, జిల్లా కౌన్సిలర్ అసోసియేషన్ అధ్యక్షురాలు,కొత్త కుర్మ మంగమ్మ శివ కుమార్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కొత్త కుర్మ యశ్వంత్ పుష్పగుచ్ఛం అందజేసి ఆదివారం ఘనస్వాగతం పలి కారు.ఎరుకల రవి, తదితరులు ఉన్నారు.

## మృతిరాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



చండూర్ జనవరి 5 (శాసనసభ న్యూస్):
ఆదివారం రోజు చండూర్ మున్సిపాలిటీలో ఐదో వార్డుకు చెందిన మారగొని సునీత దశదిన కర్మ విషయం తెలుసుకున్న ఇరిగి రామన్న , గండు శ్రీనివాస్ రమాదేవి. వీరు ఇద్దరు కలిసి ఆ, కుటుంబానికి భరోసా కల్పించి క్వింటాలు బియ్యం ఆర్థిక సహాయం చేయడం జరిగింది. వారితో పాటు బొల్లం అశోక్ యాదవ్, కొంపెల్లి వెంకటేశం, చిలువేరు బిక్షపతి, బొల్లం రామశంకర్ యాదవ్, తదితరులు నివాళులు అర్పించారు.

## రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ మానక్ ఎగ్జిబిషన్ కు ఎంపికైన జెడ్ పి హెచ్ ఎస్ విద్యార్థిని ఎ. శివ తులసి



చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 5
ఈ నెల 3, 4 తేదీల్లో నలగొండలోని డాన్ బోస్కో ఉన్నత పాఠశాల యందు నిర్వహించిన జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో జడ్పీహెచ్ఎస్ కుర్మపల్లీలో పదో తరగతి చదువుతున్న ఎ. శివ తులసి ప్రదర్శించిన సేఫ్టీ ఎలక్ట్రిక్ స్ట్రీట్ పోల్ అనే ప్రాజెక్టు స్టేట్ లెవెల్ కి ఎంపికై శాసనమండలి చైర్మన్ గౌరవ శ్రీ గుత్త సుఖేందర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని, మెమొంటోను అందుకోవడం జరిగింది . ఈ ప్రాజెక్టు గైడ్ టీచర్ సిలివేరు నారాయణ మాట్లాడుతూ వర్షాకాలంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా కరెంటు స్తంభాలకుండా కరెంటు ప్రవహించడం ద్వారా అనేకమంది ప్రమాదాలకు గురవుతున్నారు దానిని నివారించడానికి ఏర్పాటు చేసిందే ఈ ప్రాజెక్టు అని అన్నారు. దీనిలో ముఖ్యంగా కరెంటు స్తంభంలో కరెంటు ప్రవహిస్తున్నప్పుడు అలర్ట్ చేయడానికి హెచ్చరికగా రెడ్ లైట్ ను అమరచడం జరిగింది. దానిని కూడా గమనించకుండా కరెంటు పోల్ దగ్గరికి వెళ్తే బీప్ సౌండ్ వస్తుంది కావున ఎవరు కూడా కరెంటు ప్రవహిస్తున్న స్తంభాన్ని ముట్టుకోకుండా తద్వారా ప్రమాదాలకు గురికాకుండా ఉంటారని తెలియజేశారు. ఈ ప్రాజెక్టు స్టేట్ లెవెల్ కి ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు ఆ విద్యార్థినిని ఎంతగానో అభినందించారు.

## ఘనంగా మహా పడిపూజ,అయ్యప్పస్వాముల ఇరుముడి కార్యక్రమం



ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 5
ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎనిమినేడు గ్రామంలో ఆదివారం రోజున హనుమాన్ దేవాలయంలో శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ,అయ్యప్పస్వాముల ఇరుముడి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇరుముడి పూజ కార్యక్రమంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వాముల తరపున శేఖర్ రెడ్డి దంపతులకు శాలువాతో సన్మానించారు.

## బాధితురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



చండూర్ జనవరి 5 (శాసనసభ న్యూస్):
ఆదివారం రోజు చండూర్ మున్సిపాలిటీలో ఐదో వార్డుకు చెందిన మారగొని సునీత దశదిన కర్మ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బోయపల్లి అనంత కుమార్ గౌడ్ ఆ కుటుంబానికి భరోసా కల్పించి 15,000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇరిగి రామన్న, నకిరేకంటి లింగస్వామ్మి, నేలపట్ల బిక్షమయ్య గౌడు, గండు వెంకన్న గౌడు, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు

# ఆదివారం సెలవువద్దు...

**-హిందు సాంప్రదాయాలు, సనాతన ధర్మాన్ని విషయం తెలిసిన వారి ద్వారా తెలుసుకొని ఆచరిద్దాం**
**-శంకరప్ప శర్మ, (దామెర భీమనపల్లి).**

చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 5 ఆదివారం(భానువాసరే) పవిత్ర దినం ఇకనైనా మేల్కొందామని దామెర భీమనపల్లి శంకర్ శర్మ తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం నాడు ఏం చేయకూడదో చెప్పిన శాస్త్రాల లోని ఒక శ్లోకం.. అమిషం మధుపానం చ యః కరోతి రవేర్దినే ఎ సప్తజన్మ భవేద్రోగీ జన్మ జన్మ దరిద్రతా ఎఎ స్త్రీ తైల మధుమాంసాని యే త్యజంతి రవేర్దినే ఎ న వ్యాధి శోక దారిద్ర్యం సూర్యలోకం స గచ్చతి ఎఎ

తాత్పర్యం: మాంసం తినడం..! మద్యం తాగడం..! స్త్రీతో సాంగత్యం..! క్షవరం చేసుకోవటం..! తలకు నూనె పెట్టుకోవడం..! ఇలాంటివి ఆదివారం నాడు నిషేధించారు, కానీ ఈ పనులన్నీ మనం ఆదివారమే చేస్తున్నాం..! ఈ కర్మలు చేసినవాడు జన్మ జన్మలకు దరిద్రుడు అవుతాడు అని నొక్కి చెప్పారు మన పెద్దలు దరిద్ర్యం అంటే డబ్బు లేకపోవడం ఒక్కటే కాదు.. కుటుంబ సౌఖ్యం లేకపోవటం... ఆనారోగ్యం కూడా..!! ఆదివారం సూర్యుడు జన్మించిన రోజు ఇలాంటి పవిత్రమైనరోజు తాగుబోతులకి, తిండిపోతులకి ఇష్టమైన రోజు అయిందన్నారు. మన సనాతన ధర్మంలో పురాణ ఇతిహాసాల్లో ఏ రోజుకి ఇవ్వని ప్రాధాన్యత ఆదివారానికి ఇచ్చారని,ఎందుకంటే అనాదిగా మన వాళ్ళందరూ సూర్యోపాసకులు సూర్యుణ్ని ఆరాధించే సంస్కృతి మన భారతీయ హైందవ సంస్కృతి. సూర్యుడు మనకు కనిపించే ప్రత్యక్షదైవం అందుకే మనకొచ్చే ముఖ్యమైన పండుగలన్నీ కూడా సౌరమానం అంటే సూర్యుని ఆధారం గానే వస్తాయన్నారు. ప్రాతః కాలంలో నిద్రలేచి సూర్య నమస్కారాలు, సంధ్యా వందనాలు లాంటి సనాతన సాంప్రదాయ కర్మలు సూర్యుణ్ని ఆరాధించే పద్ధతిలో ముఖ్యమైనవని తెలిపారు. ఇలాంటి ఆదివారం మనకి చాలా పవిత్రమైన రోజు అలాంటి ఆదివారాన్ని వీకెండ్ పేరుతో ఆదివారం సెలవు అనే పేరుతో అపవిత్రం పాలు చేశారు చేస్తున్నాము..!! మనది భిన్నత్వంలో ఏకత్వం అనే సంస్కృతి అందరికీ తెలుసు ఎన్ని ఆచారాలు, సంస్కృతులు భిన్నంగా ఉన్నా మన అందరిది హిందూ ధర్మమే అనే ఏకత్వాన్ని తెలిపేది మన హైందవ సంస్కృతి అది చూసి తట్టుకోలేక



బ్రిటీషు వాడు (థామస్ బాబింగ్టన్ మాక్యూలే) ఈ నీచుడు గురించి ఎంత చెప్పినా తక్కువేనాని అతను ప్రయోగించిన బ్రహ్మాస్త్రమే ఆదివారం సెలవు మన హిందువులే మన సంస్కృతిని నాశనం చేసేలా చేశారని ఇకనైనా హిందూ బంధువులందరూ సంస్కృతి సాంప్రదాయాలు పురాతన కాలంలో ఎలా ఉండేవో విషయం తెలిసిన వారిద్వారా తెలుసుకొని పాటించాలని కోరుతూ.... మీ శంకరప్ప శర్మ



# బిజెపి బలోపేతంపై సమిష్టి కృషి తప్పనిసరి

**-మేడిపల్లిలో బూత్ అధ్యక్షులు ఎంపిక -తాండ్ర రవీందర్**

యాచారం శాసనసభ న్యూస్ ( జనవరి 05):. వచ్చే స్థానిక ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలిపి లక్ష్యంగా సమిష్టిగా పనిచేయాలని బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ అన్నారు. ఆదివారం మండల పరిధిలో మేడిపల్లిలో బూత్ కమిటీలు ఏర్పాటు చేశారు. 23వ బూత్ అధ్యక్షుడు బన్నె సురేష్, 24వ అధ్యక్షుడిగా వంగూరి శ్రీశైలం, 25వ భూత అధ్యక్షుడిగా కొంపోజ్ శ్రీనివాస్ చారి, 26వ బూత్ అధ్యక్షుడిగా దంతోజ్ వినోద్ లను ఎంపిక చేశారు, ఎన్నికైన వారికి బిజెపి సీనియర్ నాయకులు ముంత జంగయ్య, బూర యాదయ్య, వంగూరి జంగయ్య యాదవ్ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఎన్నికైన బూత్ అధ్యక్షులకు ఈ గ్రామంలో పార్టీ బలోపేతంపై దృష్టి సారించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడైనా స్థానిక ఎన్నికలు పెట్టవచ్చు అన్నారు. అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు గోరిగే బీరప్ప, సిందం కృష్ణ, జమ్మ మహేందర్, లిక్కీ వెంకట్ రెడ్డి, బండ లింగం, బన్నె శివ, బన్నే గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులుగా బర్రె రాజ్ కుమార్ నియామకం

**-నియామక పత్రాన్ని అందజేసిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహా రెడ్డి**
**-కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తా -బర్రె రాజ్ కుమార్**

యాచారం శాసనసభ న్యూస్,( జనవరి ) : కాంగ్రెస్ బలోపేతం కోసం కృషి చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు అన్ని విధాల న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహ రెడ్డి అన్నారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కుంట్లూర్ గ్రామానికి చెందిన బర్రె రాజ్ కుమార్ ని నియమించారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహ రెడ్డి చేతుల మీదుగా బర్రె రాజ్ కుమార్ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా చల్లా నర్సింహ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం మరింతా కృషి చేయాలని కోరారు. ఇందిరమ్మ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని సూచించారు. ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేస్తే తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు. పేదల సంక్షేమం,అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి ముందు చూపుతో అడుగులు వేస్తున్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన కొనసాగుతుందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తాను చాటాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం నూతనంగా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన బర్రె రాజ్ కుమార్ మాట్లాడుతూ...గతంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎస్సీ సెల్ చైర్మన్ గా, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ గా పార్టీకి, ప్రజలకు ఎన్నో రకాల సేవలను అందించానని పేర్కొన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చేందుకు సాయ,శక్తులా ఎంతగానో కృషి చేశానని తెలిపారు. పార్టీ నియమ,నిబంధనలు తూచ తప్పకుండా పాటిస్తానని, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. పార్టీని క్షేత్రస్థాయిలో పటిష్టం చేసేందుకు చర్యలు తీసుకుంటాన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్తానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా



అధ్యక్షులు చల్లా నర్సింహా రెడ్డి నాయకత్వంలో పనిచేస్తానని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేస్థానని పేర్కొన్నారు. నాపై నమ్మకం ఉంచి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించినందుకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహ రెడ్డి, పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# చైనా వైరస్ పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి**



యాచారం శాసనసభ న్యూస్ (జనవరి 05 ) :. చైనా వైరస్ పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పెద్ద అంబర్పేట్ మున్సిపల్ 16 వ వార్డు కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ....చైనాలో ప్రబలిన వైరస్ పట్ల ప్రజలేవ్వరూ కూడా ఆందోళన పడోద్దన్నారు. సాధారణ ఫ్లూ, జలుబు లక్షణాలు కనిపిస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ మాస్కు ధరించే అలవాటును కొనసాగించాలన్నారు. పుష్కలంగా నీరు తాగలన్నారు. పౌష్ఠికాహారం తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. షేక్ హ్యాండ్ వద్దన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మొద్దన్నారు. ఇంటిని, చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రజలంతా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తినేటప్పుడు చేతులు శుభ్రంగా కడుక్కోవాలన్నారు. గోరు వెచ్చని నీళ్ళు తాగలన్నారు. చలికాలం దృష్ట్యా పలు జాగ్రత్తలు పాటించాలన్నారు. అనారోగ్యానికి గురైన వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. ప్రజలంతా చైనా వైరస్ పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ చైనా వైరస్ పట్ల నిర్లక్ష్యం వహించోద్దన్నారు. వైరస్ పట్ల జాగ్రత్తగా ఉండాలని వారు సూచించారు.

# కనిమెల్ల కృష్ణాపురం పేకాట శిబిరాలపై పూసపాటిరేగ పోలీసులు దాడి

- 12మంది పేకాట రాయళ్లు అరెస్టు- రూ.3600నగదు స్వాధీనం... కేసు నమోదు
- అదుపులోకి తీసుకున్న పూసపాటిరేగ సబ్ ఇన్స్పెక్టర్ దుర్గా ప్రసాద్
- కోడి పందాలు, పేకాట నిర్వహించే వారిపై ఇప్పటికే నిఘా పెట్టామన్న ఎస్సై
- గతంలో పేకాట, కోడి పందాల్లో అరెస్టయిన వ్యక్తులను మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వద్ద బైండోవర్ చేస్తున్నాం
- పూసపాటిరేగ సబ్ ఇన్స్పెక్టర్ దుర్గా ప్రసాద్



పూసపాటిరేగ:

సంక్రాంతి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో మండలంలో ఎక్కడైనా కోడి పందాలు, పేకాటలు నిర్వహిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని పూసపాటిరేగ సబ్ ఇన్స్పెక్టర్ దుర్గా ప్రసాద్ హెచ్చరించారు. కోడి పందాలు, పేకాటలు నిర్వహించడం, బెట్టింగులకు పాల్పడడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు.మండలంలోని చౌడువాడ పంచాయితి కృష్ణాపురం గ్రామంలోని చెరువు వద్ద పేకాట ఆడుతున్న 8 మంది వ్యక్తులను పట్టుకొని రూ. 3200 నగదను స్వాధీనం చేసుకున్నారు.అదేవిధంగా మండలంలోని కనిమెల్ల గ్రామంలో పేకాట అడుతున్న 4గురుని అదుపులోకి తీసుకొని రూ.410 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై దుర్గా ప్రసాద్ వెల్లడించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా లేదా అటువంటి వ్యక్తులను ప్రోత్సహించినా ఉపేక్షించేది లేదని, వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై దుర్గా ప్రసాద్ హెచ్చరించారు. ఇందుకోసం కోడి పందాలు నిర్వహించే వారిపైనా, కోడి కత్తులను తయారు చేసే వారిపైనా, కోడిపుంజులకు కత్తులు కట్టిన వారిపైనా నిఘా పెట్టామని తెలిపారు.గతంలో ఇదే తరహా నేరాలకు పాల్పడి అరెస్టు అయిన వ్యక్తులను స్టేషన్కు పిలిపించి మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వద్ద బైండోవర్ చేస్తూ, ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు చేపట్టకుండా బాండులను ఎగ్జిక్యూట్ చేస్తున్నామన్నారు



# రాయపోల్ లో సంక్రాంతి ప్రీమియం లీగ్ సీజన్ 4

**-ప్రీమియర్ లీగ్ ను ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్.**



ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 5
ఇబ్రహీంపట్నం మండలం రాయపూర్ గ్రామంలో సంక్రాంతి సందర్భంగా రాయపోల్ ప్రీమియం లీగ్ సీజన్ 4 ను ఆదివారం నాడు ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సకల సంతోషాలతో జరుపుకుంటూ యువత ఎటువంటి చెడు వ్యసనాలకు లోను కాకుండా ఆటలలో పోటీ తత్వాన్ని పెరుగుపరుచుకుంటూ గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ సామరస్యంగా పండుగను జరుపుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సేవాదళ్ ఉపాధ్యక్షులు మంకాల దాసు, బ్యాంకు డైరెక్టర్ జిలకపల్లి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ అచ్చన శ్రీశైలం,గోదల శ్రీనివాస్ రెడ్డి, పాశం నర్సింహ్మా, డొంకని మణికంఠ, మాడలా శ్రీనివాస్ రెడ్డి, సిహెచ్ మహేష్, రాసుల శ్రీశైలం, టోర్నమెంట్ ఆర్గనైజర్లు ఎండీ. పాషా, సిహెచ్. రాజు గౌడ్ ,బుయ్య శివశంకర్,ఎస్. శివలింగ%శీ%, బుయ్య శ్రీను, ఆర్. శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు..